క్లుప్తంగా

క్షీరారామలింగేశ్వరుని సేవలో ఆర్డీఓ



ఆర్డీవో అంబరీష్‌కు ఆశీర్వదిస్తున్న అర్చకులు

పాలకొల్లు సెంట్రల్: పంచారామక్షేత్రం శ్రీ క్షీరా రామలింగేశ్వరస్వామిని నరసాపురం ఆర్డీఓ డాక్టర్ అచ్యుత అంబరీష్ తన తల్లిదండ్రులతో కలిసి గురువారం దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన అంబరీష్‌కు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ముందుగా గణపతి పూజ చేసి క్షీరారామలింగేశ్వరస్వామి, జనార్ధన స్వామి, లక్ష్మీపార్వతి అమ్మవార్లకు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఆయనను వేదపండితు ఆశీర్వదించారు. అనంతరం ఆయనకు స్వామివారి చిత్రపటం అందజేసి శేషవస్త్రంతో సత్కరించారు. ఆలయ చైర్మన్ కోరాడ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పాలకొల్లు ఏఓగా సామ్యూల్ జాన్సన్



ఏఓ సామ్యూల్ జాన్సన్‌ను అభినందిస్తున్న ఏఈవోలు, వీఏఏలు

పాలకొల్లు అర్బన్: పాలకొల్లు మండల వ్యవసాయాధికారిగా ఎం సామ్యూల్ జాన్సన్ గురువారం విధుల్లో చేరారు. ఇప్పటివరకు ఆయన నరసాపురం మండల ఏఓగా పనిచేశారు. అలాగే ఇక్కడ ఏవోగా పనిచేసిన రాజశేఖర్ నరసాపురం ఏఓగా బదిలీ అయ్యారు. విధుల్లో చేరిన సామ్యూల్ జాన్సన్‌ను వ్యవసాయ విస్తరణాధికారులు, గ్రామ అగ్రికల్చరల్ అసిస్టెంట్లు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

సింహగర్జనను విజయవంతం చేయాలి



పెనుగొండలో కరపత్రాలు ఆవిష్కరిస్తున్న సంఘ నాయకులు

పెనుగొండ: గుంటూరులో ఈ నెల 29న నిర్వహించనున్న నూర్ బాషా దూదేకుల సంఘ సింహ గర్జన రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని సంఘ సభ్యులు షేక్ నాగూరు మీరా సాహెబ్, షేక్ రంజాన్‌షరీఫ్‌లో కోరారు. గురువారం పెనుగొండలో సింహగర్జన పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో మస్తాన్, బబాన్, సత్తార్, షాజన్, షేక్‌సుజాయుద్దీన్‌లు పాల్గొన్నారు.

ఆర్‌బీకేల్లో ఈ-క్రాప్ ముసాయిదా ప్రదర్శన



మాముదూరులో ఈ-క్రాప్ ముసాయిదాను పరిశీలిస్తున్న సర్పంచ్ గూడూరి దేవేంద్రుడు

పెనుమంట్ర: మండలంలో వ్యవసాయశాఖ ద్వారా గురువారం నుంచి ఈ నెల 29 వరకు సామాజిక తనిఖీలో భాగంగా అన్ని రైతు భరోసా కేంద్రాల వద్ద ఖరీఫ్ సీజన్ 2023కు సంబంధించిన ఈ-క్రాప్ ముసాయిదా లిస్టును ప్రదర్శిస్తున్నామని మండల వ్యవసాయశాఖ అధికారిణి ఎ.జ్యోత్స్నల తెలిపారు. రైతులు ఈ లిస్టును పరిశీలించుకుని వారి పంట నమోదు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 29 లోపుగా ఆర్‌బీకేల లిఖిత పూర్వకంగా తెలిపి సరిచేసుకోవాలని కోరారు.

అన్నసమారాధన

భీమవరం (ప్రకాశంచౌక్): పట్టణంలోని ఆదిలక్ష్మి రాజ్యలక్ష్మి పోలేరమ్మ అమ్మవారి దేవస్థానంలో శ్రీదేవి శరన్నవరాత్రులు ముగింపు సందర్భంగా అఖండ అన్నసమారాధన నిర్వహించారు. ఈఅన్నదానాన్ని గ్రంధి రవితేజ ప్రారంభించారు. ముందుగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు, దాతల సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించా మని ధర్మకర్తల మండలి చైర్మన్ ఏలూరు సాయివెంకట సత్యనారాయణ తెలిపారు. ధర్మకర్తలు సేవా సంఘం సభ్యులు రజక సంఘం సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

మంత్రి కారుమూరికి వినతి

తణుకు అర్బన్: రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావును శ్రీవిశ్వ విజ్ఞాన ఆధ్యాత్మిక పీఠం, పిఠాపురం ప్రతినిధులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి క్యాంపు కార్యాలయంలో కలిసిన పీఠం ప్రతినిధులు విశాఖపట్నంలో పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా నేతృత్వంలో ఆశ్రమం, ధ్యానమందిరం ఏర్పాటుకు భూమి కేటాయింపు చేయించాల్సిందిగా మంత్రి కారుమూరికి వినతిపత్రం అందజేశారు.

పేద ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం భరోసా

చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు



నరసాపురం రూరల్: పసలదీవిలో మాట్లాడుతున్న చీఫ్‌విప్ ప్రసాదరాజు



పాలకొల్లు అర్బన్: యాళ్లవానిగరువులో గర్భిణులు, బాలింతలకు కిట్లు అందిస్తున్న దృశ్యం

నరసాపురం రూరల్: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాల ద్వారా పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. మండలంలోని పసలదీవి గ్రామ సచివాలయం వద్ద గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజల కోసం నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రతీ పేదవాడికి మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు బొక్కా రాధాకృష్ణ, జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షులు అంబ్రాజు చల్లారావు, లేసుపార్కు అధ్యక్షురాలు పులపర్తి మహాలక్ష్మి, నాయకులు కొట్టు ఏడుకొండలు, కొట్టు వెంకట్రావు, పులపర్తి త్రిమూర్తులు గుత్తుల మహేష్, గుబ్బల రమేష్, గుత్తుల భవాని తదితరులు పాల్గొన్నారు.

మొగల్తూరులో..

మండలంలోని కేపీ పాలెం నార్త్ లో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రసాదరాజు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అర్హులైన ప్రజలందరికీ వైద్యాన్ని ఉచితంగా అందించేందుకు ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. దేశంలోనూ, రాష్ట్రంలోనూ ఇటువంటి కార్యక్రమం మునుపెన్నడూ జరగలేదన్నారు. పేదప్రజలు ఆరోగ్యం విషయంలో ఇబ్బందులు పడకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు తిరుమాని బాబ్జి, వైస్ ఎంపీపీలు కైల సుబ్బారావు, సర్పంచ్ కడలి కృష్ణమోహన్, ఎంపీటీసీ సభ్యుడు దొంగ వీరవెంకట సత్యనారాయణ, జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షులు కొల్లాబత్తుల రవికుమార్, ప్రజా ప్రతినిధులు కడలి గంగాభవాని, ముక్కు దుర్గారావు, గుబ్బల రామాంజనేయులు, కందులపాటి ముత్యాలరావు, తంగెళ్ల భాస్కరరావు, తాడి పెద్దిరాజు, బెల్లంకొండ గిరి తదితరులు పాల్గొన్నారు.

సురక్ష శిబిరాలతో ఎంతో మేలు

పాలకొల్లు అర్బన్: జగనన్న ఆరోగ్య సురక్షా శిబిరాలు ఏర్పాటు చేసి పేదలకు వైద్య సేవలందించడం వల్ల ఆర్థికంగా వారికి ఎంతో ప్రయోజనం కలుగుతుందని ఎంపీపీ చిట్టూరి కనకలక్ష్మి చెప్పారు. యాళ్లవానిగరువులో సెయింట్ మేరీస్ స్కూల్ ఆవరణలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్షా శిబిరంలో ఆమె పాల్గొని రోగులకు అందుతున్న సేవలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. శిబిరంలో ఎముకలు, గుండె, చర్మ వ్యాధులు, చిన్నపిల్లలకు సంబంధించిన వ్యాధులు, స్త్రీల సమస్యలకు సంబంధించి వైద్య నిపుణులు పాల్గొని సేవలందించారు. శిబిరంలో డాక్టర్లు కేవైఎస్ వర్మ, లీనా సుప్రియ, సత్య సౌజన్య, సంతోష్ కుమార్ పాల్గొని 1012 మంది రోగులను పరీక్షించి వైద్య సలహాలతో పాటు ఉచితంగా మందులు అందజేశారు. వీరిలో నలుగురిని ఆరోగ్యశ్రీ శస్త్ర చికిత్సలకు పంపించారు. అలాగే 144 మందికి కంటి పరీక్షలు చేశారు. వీరిలో ఆరుగురికి కంటి శస్త్ర చికిత్సలు అవసరమని గుర్తించారు. 118 మందికి కళ్ల జోళ్లు అందించడానికి చర్యలు తీసుకున్నారు. శిబిరాన్ని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో వి వరప్రసాద్ సందర్శించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పెదపాటి పెద్దిరాజు, మండల పరిషత్ మాజీ ప్రతిపక్షనేత చిట్టూరి ఏడుకొండలు, పాలపర్తి కృపనాథ్, సబ్బే శ్రీను, ఊటాల చిట్టిరాజు, ఎంపీడీఓ సంగాని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

1127 మందికి వైద్య సేవలు

యలమంచిలి: ఇలపకుర్రు గ్రామంలోని చిలువూరి కుమార దత్తాత్రేయవర్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో 1127 మంది రోగులకు వైద్యులు జనరల్ ఆరోగ్య పరీక్షలు చేశారు. మరొక 142 మందికి కంటి పరీక్షలు చేశారు. శిబిరంలో డాక్టర్ వర్ధనపు సుభాష్‌చంద్ర స్వరూప్, డాక్టర్ చంద్రరేక, డాక్టర్ స్వరూప్, డాక్టర్ రవికుమార్, వైద్య సేవలు అందించారు. శిబిర ఏర్పాట్లను నారినమెరక సొసైటీ అధ్యక్షుడు చిలువూరి కుమార దత్తాత్రేయవర్మ, ఎంపీడీఓ చివటం త్రిశూలపాణి పర్యవేక్షించారు.

రేపు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

నరసాపురం రూరల్: నరసాపురం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం ఉదయం 10న నిర్వహిస్తామని ఎంపీడీఓ ఎస్వీ శివప్రసాద్‌యాదవ్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ఎంపీపీ మైలాబత్తుల సోని అధ్యక్షతన నిర్వహించే ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు వివరించారు. ఆయా శాఖల అధికారులు తమ శాఖకు సంబంధించిన పూర్తి సమాచారంతో హాజరుకావాలని కోరారు.


వైఎన్ కళాశాల ప్రిన్సిపాల్‌కు శుభాకాంక్షలు



కనకారావును అభినందిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

నరసాపురం: వైఎన్ కళాశాల ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టిన సీహెచ్ కనకారావును గురువారం వైఎస్సార్ సీపీ ఐటీ విభాగం జిల్లా కన్వీనర్ బుడితి సుమన్‌కుమార్, వైఎస్సార్ సీపీ నాయకులు పెమ్మాడి మోహన్‌లాల్, దుక్కుమాళ్ల హెన్రీ ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ కనకారావు ఆధ్వర్యంలో కళాశాల మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

మాజీ సర్పంచ్ సత్యనారాయణరెడ్డి మృతి



గుడిమెట్ల సత్యనారాయణరెడ్డి (ఫైల్)

పెనుమంట్ర: పెనుమంట్ర మండలం వెలగలేరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు గుడిమెట్ల సత్యనారాయణ రెడ్డి(70) గురువారం మృతి చెందారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. ఆయన గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు.

పోరాటాల ఫలితమే మహిళా రిజర్వేషన్ బిల్లు



ఏఎంసీలో మాట్లాడుతున్న మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గాభవా ట

ఉండి: భారత జాతీయ మహిళా సమాఖ్య పోరాటాల ఫలితంగానే మహిళా హక్కులు, చట్టాలు రూపొందించార సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెన్మత్స దుర్గాభవాని అన్నారు. గురువారం ఉండి ఏఎంసీలో జిల్లా మహాసభ నిర్వహించారు. నెక్కంటి జగదాంబ, సావారపు దేవి, యర్రంశెట్టి శాంతమణి అధ్యక్షవర్గంగా నిర్వహించిన సమావేశంలో దుర్గాభవాని మాట్లాడుతూ చట్టసభల్లో 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం సమాఖ్య ఎన్నో పోరాటాలు చేసిందన్నారు. అయితే మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన కేంద్రం 2029 తరువాతే దానిని అమలు చేస్తానని చెప్పడం మహిళలను మోసగించడమేనన్నారు. సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి పంచదార్ల దుర్గాంబ, సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కలిశెట్టి వెంకట్రావు పాల్గొన్నారు.

రామాలయ నిర్మాణానికి నిధుల మంజూరు



పెనుగొం: తూర్పుపాలెంలో మాజీ మంత్రి శ్రీరంగనాథరాజుకు కృతజ్ఞతలు తెలుపుతున్న జగన్నాథపురం శెట్టిబలిజ సంఘ పెద్దలు



పెనుమంట్ర: రాజీవ్‌కాలనీలో పర్యటిస్తున్న మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు

పెనుగొండ: పోడూరు మండలం జగన్నాథ పురంలో రామాలయ నిర్మాణానికి రూ.10 లక్షలు నిధులు అందించిన మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజుకు జగన్నాథపురం శ్రీ సీతారామా శెట్టి బలిజ సంఘ పెద్దలు తూర్పుపాలెంలో గురువారం మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. రామాలయాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని, అవసరమైతే మరిన్ని నిధులు అందిస్తామని శ్రీరంగనాథరాజు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ గుడాల శిరీష చంటి, సంఘ పెద్దలు గుడాల ఫణీంద్ర ప్రసద్, జుత్తిగ బుజ్జిబాబు, దొంగ పెద్దిరాజు, కోళ్ల కమలేశ్వరరావు, చెల్లబోయిన నాగ ముత్యం, బొంతు సత్యనారాయణ. జుత్తిగ వెంకట స్వామి, గుత్తుల వెంకటేశు, గుడాల వెంకటేశ్వరరావు, గుడాల సూర్యనారాయణ పాల్గొన్నారు.

రూ.11.30 కోట్లు నాడు నేడు అభివృద్ధి పనులు

పెనుమంట్ర మండలంలో రూ.11.30 కోట్లు వ్యయంతో నాడు నేడులో భాగంగా పాఠశాలల అభివృద్ధి జరుగుతుందని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు తెలిపారు. గురువారం తూర్పుపాలెంలో నాడు-నేడు అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. మొదటి దశలో రూ.1.80 కోట్లుతో పనులు పూర్తి చేశామని, రెండో దశలో రూ.8.17 కోట్లుతో పనులు జరుగుతున్నాయని వివరించారు. వీటిలో భాగంగా అదనపు తరగతి గదులు, టాయిలెట్స్, కిచెన్ షెడ్స్, తాగునీటి సదుపాయాలతో పాటు, రంగులు వేశారన్నారు. అదేవిధంగా అంగన్‌వాడీ కేంద్రాలు నిర్మాణాలు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ కేవీఎన్ నారాయణ రెడ్డి(వాసు), పార్టీ నాయకులు కొవ్వూరి చిన్న, ఈద ప్రవీణ్, ఎంఈఓ వి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్స్ త్వరితగతిన పూర్తి చేయాలి

పెనుమంట్ర: పెనుమంట్ర రాజీవ్‌కాలనీలో ఎస్సీ మాదిగలకు నాయిబ్రాహ్మణులకు వేరువేరుగా నిర్మించే కమిటి హాల్స్ నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేయాలని మాజీ మంత్రి, ఆచంట ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. రాజీవ్‌కాలనీలో ఎస్సీ మాదిగలకు, బీసీ నాయిబ్రాహ్మణులకు రూ. 30 లక్షలతో విడివిడిగా నిర్మించే కమ్యూనిటీహాల్స్ నిర్మాణాలకు నిధులు కేటాయింపు చేశారు. ఈ సందర్భంగా గురువారం ఆయన స్థలాన్ని పరిశీలించి త్వరితగతిన నిర్మాణాలు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. కమ్యూనిటీ హాల్స్ విశాలంగా నిర్మించాలని పనులను చేపడితే అదనపు నిధులతో పాటు తన సొంత నిధుల నుంచి కేటాయిస్తానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ తాడిపర్తి ప్రియాంక, ఉపసర్పంచ్ భూపతిరాజు శ్రీనివాసరాజు, ఎంపీటీసీ గండి రామారావు, పెచ్చెట్టి మంగాదేవి తదితరులు పాల్గొన్నారు.

అమ్మ ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలి

ఆకివీడు: ఆకివీడు పట్టణాభివృద్ధికి గ్రామ దేవత ఆశీస్సులు ఉంటాయని నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి అన్నారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా గురువారం పెద్దింటి అమ్మవారి ఆలయం వద్ద అన్నసమారాధనను చైర్‌పర్సన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉత్సవాల నిర్వహణతో ప్రజల్లో ఆధ్యాత్మికత భావం పెరిగిందన్నారు. మెప్మా అధ్యక్షురాలు మోరా జ్యోతి మాట్లాడుతూ పెద్దింటి అమ్మ ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటారన్నారు. దేవస్థానం చైర్మన్ బొమ్మారెడ్డి మాధవరెడ్డి, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ మేకా పార్వతి, తూర్పుకాపు కార్పొరేషన్ డైరెక్టర్ జగ్గరోతు విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

యలమంచిలిలో సొసైటీ భవనం ప్రారంభం



నూతన సొసైటీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్

యలమంచిలి: యలమంచిలిలో నూతనంగా నిర్మించిన సొసైటీ భవనాన్ని ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన సేవలు అందిస్తూనే, వచ్చిన లాభాలతో సొంతంగా రూ.50 లక్షలు వెచ్చించి భవనం నిర్మించుకోవడం నిజంగా అభినందనీయమన్నారు. వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) మాట్లాడుతూ గత ప్రభుత్వాలన్నీ సొసైటీ వ్యవస్థను నిర్వీర్యం చేశాయన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధాన్యం కొనుగోలు సొసైటీలకు ఇవ్వడంతోపాటు కరోన రుణాలు దండిగా ఇవ్వడంతో సొసైటీ వ్యవస్థ అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్ చివటపు నాగేశ్వరరావు మాట్లాడుతూ సొసైటీలో వచ్చిన లాభాలతో గతంలో భవనం నిర్మించి డీసీసీబీకి అద్దెకు ఇచ్చినట్లు చెప్పారు. ఇప్పుడు సొంత నిధులతోనే సొసైటీ భవనం నిర్మించినట్లు వివరించారు. కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు మేకా శేషుబాబు, చింతలపూడి, దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గాల వైఎస్సార్ సీపీ పరిశీలకులు గుణ్ణం నాగబాబు, యడ్ల తాతాజీ ఎంపీపీ రావూరి వెంకటరమణ బుజ్జి, సర్పంచ్ బర్రె మేరీ సొసైటీ త్రిసభ్య కమిటీ సభ్యులు కడిమి సుబ్బారావు, నక్కా సత్యవతి సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షులు వల్లభు సాయి వెంకట నరసింహారావు, వైఎస్సార్ సీపీ నాయకులు మల్లుల బుజ్జి, మోకా నరసింహారావు, వెలిచేటి నరసింహవర్మ, గుబ్బల వాసు, కాసా సూర్యనారాయణ, దొడ్డా సోమేశ్వరరావు, తమ్మినీడి ఆంజనేయులు, చిలుకూరి సత్యనారాయణ, మేడిది ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన దేవీ నవరాత్రి ఉత్సవాలు



మొగల్తూరులో అమ్మవారి ఊరేగింపులో నృత్య ప్రదర్శన చేస్తున్న యువతులు



సిద్ధాంతంలో కనకదుర్గమ్మ గ్రామోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

నరసాపురం రూరల్: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల ముగింపు వేడుకలను పురస్కరించుకుని మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన అమ్మవార్లకు నిమజ్జనానికి తరలించారు. ఈ సందర్భంగా భారీ ఊరేగింపుతో విచిత్ర వేషధారణలు, ఆసాదుల నృత్యాలు, బాణసంచా, బ్యాండు మేళాల మధ్య ఊరేగింపుగా గ్రామోత్సవాలు నిర్వహించారు. మొగల్తూరులోని ప్రధాన వీధుల్లో ఏర్పాటు చేసిన అమ్మవార్లను, కేపీ పాలెం, శేరేపాలెం, రామన్నపాలెం, మోడి, పేరుపాలెం, ముత్యాలపల్లి తదితర గ్రామాల్లో అమ్మవార్లను ఘనంగా ఊరేగింపు ఉత్సవాలను నిర్వహించి అనంతరం గ్రామాల్లోని ప్రధాన కాలువల్లో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా యువతులు భక్తి గీతాలతో లయబద్ధంగా చేసిన నృత్యాలు అందరినీ అలరించాయి.

పెనుగొండలో..

పెనుగొండ: సిద్ధాంతంలో బస్టాండ్ సెంటర్, ఘటాల దిబ్బల్లోని, ఆచంట వారి వీధి కృష్ణ దేవ రాయ తెలగా కాపు సంఘం ఆధ్వర్యంలోనూ కనకదుర్గమ్మ అమ్మవారి గ్రామోత్సవాలు కనుల పండువగా నిర్వహించారు. గురువారం ఉదయం నుంచి అమ్మవార్లకు కుంకుమార్చనలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆయా సంఘాల ఆధ్వర్యంలో మేళతాళాలు, బుట్ట బొమ్మల విన్యాసాలు, బాణసంచా కాల్పులతో గ్రామోత్సవం నిర్వహించి, వశిష్టా గోదావరిలో నిమజ్జనం చేశారు.

చదరంగం పోటీలు

తాడేపల్లిగూడెం (టీఓసీ): మాస్టర్స్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి చెస్ పోటీలు గురువారం తాడేపల్లిగూడెం పట్టణంలోని గుణ్ణం ఫంక్షన్ హాల్‌లో ఉత్సాహంగా నిర్వహించారు. వివిధ వయస్సులు వారు ఈ పోటీల్లో పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా 40 మంది క్రీడాకారులు హాజరయ్యారు. అకాడమీ సెక్రటరీ, కోచ్ ఎస్.ఎస్. చంద్రశేఖర్ మాట్లాడుతూ చదరంగం పోటీలలో మొదటి మూడు స్థానాలు సాధించిన క్రీడాకారులు ఈ నెల 28, 29 తేదీల్లో భీమవరంలో నిర్వహించే ఆల్ ఇండియా ఫిడ్ రేటింగ్ టోర్నమెంట్‌కు ఎంపిక అవుతారని, విజేతల వివరాలను త్వరలో వెల్లడిస్తామని వివరించారు. సభ్యులు కృష్ణారెడ్డి, వైడీ ప్రసాద్‌లు నిర్వహణను పర్యవేక్షించారు.

కార్గో, కొరియర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

సీనియర్ సివిల్ జడ్జి ప్రకాష్ బాబు



పోస్టర్‌లను ఆవిష్కరించిన సీనియర్ సివిల్ జడ్జి ప్రకాష్‌బాబు, డిపో మేనేజర్ సత్యనారాయణమూర్తి

తాడేపల్లిగూడెం (టీఓసీ): ఆర్టీసీ ప్రయాణం ఎంత సురక్షితమో.... ఆర్టీసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్గో సేవలకు అంతే భద్రత లభిస్తుందని సీనియర్ సివిల్ జడ్జి కే.ప్రకాష్‌బాబు అన్నారు. గురువారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో కార్గో సేవల ప్రచార మాసోత్సవ కరపత్రాలను, పోస్టర్‌లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జడ్జి ప్రకాష్‌బాబు మాట్లాడుతూ కార్గో సేవలను ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. పార్శిల్, కొరియర్‌లను ప్రజలకు సకాలంలో అందించేందుకు డోర్ డెలివరీ సేవలను అందుబాటులో తేవడం ఎంతో అభినందనీయమన్నారు. డిపో మేనేజర్ ఏలూరి సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ నెల రోజుల పాటు డోర్ డెలివరీ సేవలపై క్యాంపెయిన్ నిర్వహించనున్నట్టు తెలిపారు. ప్రతి రోజూ ఏడు వేల కార్గో డోర్ డెలివరీలు లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. గతంలో టార్గెట్‌కు మించి డెలివరీలు చేసినట్లు గుర్తు చేశారు. సరుకును 24 గంటల్లోనే డోర్ డెలివరీ చేస్తున్నట్టు తెలిపారు. ఒక్కో సందర్భంలో దూరం ఆధారంగా రెండు, మూడు గంటల్లోనే డెలివరీ చేశామన్నారు. తక్కువ ధరలలో సర్వీసులు అందిస్తున్నామన్నారు. వారానికి ఒకసారి ఎల్ఆర్ నెంబరు ఆధారంగా లక్కీ డ్రా తీయనున్నట్టు వెల్లడించారు. లక్కీ డ్రాలో గెలుపొందిన వారికి బహుమతులు అందిస్తామన్నారు. ఆర్టీసీ కార్గో సేవలను వినియోగించుకోవాలని కోరారు. అసిస్టెంట్ మేనేజర్ సుధారాణి, ఆర్టీసీ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

చినకాపవరంలో డ్రెయిన్ పనుల ప్రారంభం



చినకాపవరంలో డ్రెయిన్ పనులను ప్రారంభించిన దృశ్యం

ఆకివీడు: గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మండలంలోని చినకాపవరం గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలకు ఎంతగానో తోడ్పతోందని గ్రామ సర్పంచ్ నాతిరెడ్డి ఆదిలక్ష్మీ చెప్పారు. గ్రామంలోని బీసీ కాలనీలో రూ.5 లక్షల వ్యయంతో సీసీ డ్రెయినేజీ నిర్మాణానికి గురువారం ఆమె భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహారాజు తమ గ్రామంలోని అత్యవసర పనుల్ని గుర్తించి వాటి అభివృద్ధికి చేయూతనిచ్చారన్నారు. ఏళ్ల తరబడి అభివృద్ధికి నోచుకోని ప్రాంతాల్లో గడపగడపకు నిధులు ఉపయోగపడుతున్నాయన్నారు. గ్రామంలో రూ. 20 లక్షల వ్యయంతో ఆయా పనుల్ని వేగవంతంగా ప్రారంభించి, పూర్తి చేశామన్నారు. జెడ్పీటీసీ సభ్యులు వేగేశ్న వెంకట్రాజు (యండగండి శ్రీను), ఇతర నాయకుల సహకారంతో అభివృద్ధి పనులను చేపట్టినట్లు తెలిపారు. పనుల్ని గ్రామ పార్టీ అధ్యక్షులు నాతిరెడ్డి అన్నవరం పర్యవేక్షిస్తున్నారు.